సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :66,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, మంగళవారం 24 - 03 - 2026







## 48గంటల్లో హోర్ముజ్‌ను తెరవాలి.. లేదంటే నాశనమే

- ఇరాన్ తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- రాబోయే 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ కేంద్రాలతో పాటు పలు కీలక ప్లాంట్లను బాంబులతో నేలమట్టం చేస్తామని ఆయన హెచ్చరించారు



ఇరాన్ తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాబోయే 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే మిగతా 2లో

## శత్రువుల కళ్లు బైర్లుకమ్మే దెబ్బ కొట్టాం: సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని

- డీగో గార్సియా దీవిపై మేం దాడి చేయలేదు.. మా క్షిపణి పరిధి 2 వేల కిలోమీటర్లే
- పశ్చిమాసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని శత్రువులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.



పశ్చిమాసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని శత్రువులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.ఇరాన్ కొత్త సంవత్సరం 'నౌరోజ్' వేడుకల సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మిగతా 2లో

## ప్రజలను నట్టేట ముంచడంలో కాంగ్రెస్ పార్టీ దేశానికి రోల్ మోడల్



- కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.
- బీసీ వర్గాలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప చేసింది ఏం లేదని అన్నారు.
- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బరితెగించిందని మండిపడ్డారు.బీసీ, ఎస్సీ,ఎస్టీలు, మైనార్టీల ఓట్లతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. బీసీ వర్గాలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప మిగతా 2లో

## రైతుల శ్రేయస్సు కోసం
# మా ప్రభుత్వం కృషి

- రైతు భరోసా నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు
- తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్ చేశారు. ఎకరం వరకు ఉన్నా రైతులకు రూ.3,600 కోట్లు విడుదల చేశారు.
- ఆదివారం కావడంతో రైతుల ఖాతాల్లోకి నిధులు జమకానున్నాయి.
- సిద్దిపేట జిల్లా నర్మెట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు.
- సిద్దిపేటలో ఏర్పాటు చేసిన రైతు ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు.
- రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని తెలిపారు.
- పంటలకు మద్దతు ధరతో సహా రూ.500 బోనస్ ఇస్తున్నామని ఉద్ఘాటించారు.

**రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి**

**రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..**

**పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో..**



రైతు భరోసా నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్ చేశారు. ఎకరం వరకు ఉన్నా రైతులకు రూ.3,600 కోట్లు విడుదల చేశారు.ఆదివారం కావడంతో రైతుల ఖాతాల్లోకి నిధులు జమకానున్నాయి. మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి. మరో 2 విడతల్లో రూ.2,700 కోట్లు మిగతా 2లో

## కాంగ్రెస్ ది అభివృద్ధి కాదు..
# అంతా అవినీతే

'పేదల ఇళ్లు కూలగొట్టడం సరికాదు'

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్రరావు స్పష్టం చేశారు. కానీ.. పేదల ఇళ్లను కూలగొట్టడాన్ని ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటామని తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం రూ.7000 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేయడమే కాకుండా.. పేదల ఇళ్లను కూలగొట్టడం సరికాదన్నారు.



మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్రరావు స్పష్టం చేశారు. కానీ.. పేదల ఇళ్లను కూలగొట్టడాన్ని ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటామని తెలిపారు.మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## రూపాయి పతనం.. సామాన్యుడిపై ధరల భారం



- రోజు రోజుకు దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోందని, రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 100కు చేరువవుతుండటం ఆందోళనకరమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు.
- పారిశ్రామిక ఇంధన ధరల పెరుగుదల కేవలం గణాంకాలు మాత్రమే కాదని, అవి రాబోయే భారీ ద్రవ్యోల్బణానికి స్పష్టమైన సంకేతాలని హెచ్చరిస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

రోజు రోజుకు దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోందని, రూపాయి విలువ మిగతా 2లో

## భారత్‌కే కాదు.. మొత్తం ప్రపంచానికే
# ఇది ఆందోళనకరమైన విషయం

**భారత వైఖరిని మోదీ చెప్పారు: యుద్ధంపై రాజ్‌నాథ్**

- ఆధునిక యుద్ధాలు ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి: రాజ్‌నాథ్ సింగ్
- పశ్చిమాసియాలో ప్రస్తుతం నెలకొన్న అస్థిరత కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాదని, ఇది మొత్తం ప్రపంచానికే ఆందోళన కలిగించే అంశమని భారత రక్షణ మంత్రిద రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.
- ఈ సంక్షోభం వల్ల తలెత్తే పరిణామాలను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉంటూనే, శాంతి స్థాపన కోసం దౌత్య ప్రయత్నాలను ముమ్మరం చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.



పశ్చిమాసియాలో ప్రస్తుతం నెలకొన్న అస్థిరత కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాదని, ఇది మొత్తం ప్రపంచానికే ఆందోళన కలిగించే అంశమని మిగతా 2లో

## సిద్దిపేటకు నిధులివ్వని సీఎం రేవంత్
# ఏ ముఖం పెట్టుకుని వస్తావ్!

**మా శ్రమ ఫలితమే.. నర్మెట్టలో పామాయిల్ ఫ్యాక్టరీ**

- ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటకు?
- శ్రమ మాది.. శిలాఫలకాలు మీవా?
- ప్రజల మనోఫలకలపై ఎప్పటికీ మా పేరే
- పామాయిల్ ఫ్యాక్టరీకి కాళేశ్వరం ప్రాణాధారం
- బహిరంగ లేఖను విడుదల చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావు



'సిద్దిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించే పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ తెచ్చింది, చేసింది కాదు. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించినవే. శ్రమ మాది.. శిలాఫలకాలు మీవా?'అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మిగతా 2లో

## పేదలకు బుల్డోజర్లు.. ఒవైసీకి కంఫర్ట్ జోన్లా?



- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంధ్వ వైఖరితో వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు.
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తూ ఎంఐఎం పార్టీకి చెందిన నేతల ఆక్రమణలను మాత్రం వదిలేస్తోందని ధ్వజమెత్తారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంధ్వ వైఖరితో వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ మిగతా 2లో

## ఆరు కాదు అర గ్యారెంటీ అమలు కాలే..
# ప్రైవేట్ బిల్లుకు రెడీ

- అర గ్యారెంటీ అమలు కాలేదు
- రైతు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.
- దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ధ్వజమెత్తారు.
- పండించిన పంటను కాంగ్రెస్ సర్కారు కొనకపోవడంతో నానాకష్టాలు పడుతున్న రైతన్నల గోడు తెలుసుకునేందుకు గత నవంబర్ 18న తాను స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు వెళ్లానన్నారు.
- ఆ ముందురోజే ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి తన పంట కష్టాలను చెప్పుకుంటూ మీడియాముందు కన్నీటి పర్యంతమయ్యాడని గుర్తుచేశారు.
- నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా తన సోయాబీన్ పంటను కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడన్నారు.

**ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే : కేటీఆర్**


**ప్రపంచ ఎన్నికల చరిత్రలోనే అతిపెద్ద ఫ్రాడ్**

**ఆ ఫైల్ ఇప్పటివరకు దొరకడం లేదు..**



రైతు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ధ్వజమెత్తారు. పండించిన పంటను కాంగ్రెస్ సర్కారు కొనకపోవడంతో నానాకష్టాలు పడుతున్న రైతన్నల గోడు తెలుసుకునేందుకు గత నవంబర్ 18న తాను స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి మిగతా 2లో

## రామచంద్ర గూడెం రైతుల కల నెరవేరింది



- ఎన్నో ఏళ్లుగా గోదావరి జలాల కోసం ఎదురుచూస్తున్న రామచంద్ర గూడెం రైతుల కల నెరవేరిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.
- ఆదివారం మండలం లోని రామచంద్ర గూడెం చెరువులోకి గోదావరి నీరు చేరడంతో ఎమ్మెల్యే పసుపు కుంకుమ పూలు చల్లి గంగమ్మ తల్లికి పూజ చేశారు.

ఎన్నో ఏళ్లుగా గోదావరి జలాల కోసం ఎదురుచూస్తున్న రామచంద్ర గూడెం రైతుల కల నెరవేరిందని ఎమ్మెల్యే మిగతా 2లో

## 48గంటల్లో హోర్ముజ్‌ను తెరవాలి.. లేదంటే నాశనమే

ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ కేంద్రాలతో పాటు పలు కీలక ప్లాంట్లను బాంబులతో నేలమట్టం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ఇరాన్‌కు అల్టిమేటం జారీ చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సేనలు ఈ కీలక సముద్ర మార్గాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. హోర్ముజ్ జలసంధి ద్వారా ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు ఐదో వంతు వ్యాపారం జరుగుతుంది. ఇరాన్ బెదిరింపుల కారణంగా ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోవడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దే బాధ్యత ఆ మార్గాన్ని ఉపయోగించుకునే ఇతర దేశాలదేనని, అమెరికా కేవలం రక్షకుడిగా ఉండబోదని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే ఇరాన్ గనుక మొండిగా వ్యవహరిస్తే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు కొరతను తగ్గించేందుకు ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత శుక్రవారం నాటికి నౌకల్లో లోడ్ చేసిన ఇరాన్ చమురుపై ఆంక్షలను తాత్కాలికంగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. దీనివల్ల సుమారు 140 మిలియన్ బారెళ్ల చమురు గ్లోబల్ మార్కెట్లోకి అందుబాటులోకి వస్తుందని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ వెల్లడించారు. ఇది ఇంధన సరఫరాపై ఉన్న ఒత్తిడిని కొంతమేర తగ్గిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న ఈ పోరు ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. ఇరాన్ దళాలు తొలిసారిగా సుదూర లక్ష్యాలను ఛేదించే లాంగ్ రేంజ్ క్షిపణులను ప్రయోగించినట్లు ఇజ్రాయెల్ అధికారులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల యుద్ధం కేవలం మధ్యప్రాచ్యానికే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించే ప్రమాదం ఉందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

### శత్రువుల కళ్లు బైర్లుకమ్మే దెబ్బ కొట్టాం: సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని

ఈ సందేశాన్ని ఇరాన్ అధికారిక మీడియా ప్రసారం చేసింది. ఇందులో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ శత్రువులు పూర్తిగా ఓడిపోయారని ఆయన ప్రకటించారు. ఇరాన్ అగ్రశ్రేణి నాయకులను హతమార్చడం వల్ల దేశాన్ని లొంగదీసుకోవచ్చని శత్రువులు భావించారని, కానీ అది వారి ఘోర తప్పిదమని పేర్కొన్నారు. ఇరాన్ నాయకత్వాన్ని కూలదోయొచ్చని శత్రువులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని, ఇప్పుడు ఆ విషయం వారికి కూడా అర్థమైందని వ్యాఖ్యానించారు. శత్రువుల కళ్లు బైర్లుకమ్మేలా మేము దెబ్బ కొట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజల మధ్య ఉన్న అచంచలమైన ఐకమత్యమే దేశాన్ని కాపాడిందని, ఏ శక్తీ తమను విడదీయలేదని మొజ్తబా ఖమేని కొనియాడారు. అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, హిందూ మహాసముద్రంలోని అమెరికా-బ్రిటన్ సంయుక్త సైనిక స్థావరం డీగో గార్సియాపై క్షిపణి దాడికి ప్రయత్నించామన్న ఆరోపణలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని ఓ ఇరాన్ సీనియర్ అధికారి అల్ జజీరాకు స్పష్టం చేశారు. తమ క్షిపణుల పరిధి 2 వేల కిలోమీటర్లేనని ఉద్ఘాటించారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలోని డీగో గార్సియా లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. వాటిలో ఒకటి సాంకేతిక లోపంతో గాల్లోనే విఫలమవ్వగా, మరొకదాన్ని అమెరికా యుద్ధనౌక అడ్డుకున్నట్లు సమాచారం. ఈ దాడి వార్తలు నిజమైతే, ఇరాన్ క్షిపణి సామర్థ్యం అంచనాలను మించి పెరిగినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌లోకి భూతల దళాలను పంపేందుకు పెంటగాన్ సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, "నేను ఎక్కడికీ దళాలను పంపడం లేదు, ఒకవేళ పంపితే మీకు చెప్పను" అని తనదైన శైలిలో మాట్లాడారు. ఈ క్రమంలో, అమెరికా మధ్యప్రాచ్యానికి భారీగా సైనిక బలగాలను తరలిస్తోంది. కాలిఫోర్నియా నుంచి సుమారు 2,200 మంది మెరైన్లతో కూడిన మూడు యుద్ధనౌకలు ఇప్పటికే బయలుదేరాయి.

### ప్రజలను నట్టేట ముంచడంలో కాంగ్రెస్ పార్టీ దేశానికి రోల్ మోడల్

చేసింది ఏం లేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బరితెగించిందని మండిపడ్డారు. బీసీ, ఎస్సీ,ఎస్టీలు, మైనార్టీల ఓట్లతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వృత్తి కులాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అన్నారు. బీసీల్లో ఎక్కువ మంది వృత్తి కులాలపై ఆధారపడి బతుకుతున్నారని గుర్తుచేశారు. రూ.3లక్షల కోట్లకు పైబడి ఉన్న బడ్జెట్‌లో బీసీల గురించి కేవలం ఒక్క అంశం మాత్రమే ఉందని అన్నారు. సంవత్సరానికి బీసీలకు రూ.20వేల కోట్ల బడ్జెట్ అని ఎన్నికల ముందు ఊదరగొట్టారని.. కానీ ఇప్పటివరకు రూ.5వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. ముదిరాజ్‌లను బీసీ ఏ కేటగిరీలో చేరుస్తామని చెప్పారు కదా.. ఏమైందని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. బీసీలకు ఆత్మ గౌరవ భవనాల నిర్మాణం కోసం రూ.10 వేల కోట్ల విలువైన స్థలాలను కేసీఆర్ కేటాయించారని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ విద్య, ఉద్యోగాల్లో బీసీల ప్రస్తావనే లేదని మండిపడ్డారు. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, నిధులు ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ చెప్పిందని గుర్తుచేశారు. కనీసం నామినేటెడ్ పదవులు కూడా బీసీలకు ఇవ్వడం లేదని అన్నారు. సబ్ ప్లాన్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ప్రజలను నట్టేట ముంచడంలో కాంగ్రెస్ పార్టీ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని ఎద్దేవా చేవారు. మీ ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళనలకు ఎవరికి కావాలని ప్రశ్నించారు. మీ ఫ్యూచర్ సిటీతో బీసీల ఫ్యూచర్ మారుతుందా అని ప్రశ్నించారు. బీసీలకు ఇంకా ఎన్ని రోజులు మోసం చేస్తారని మండిపడ్డారు. కామారెడ్డి డిక్లరేషన్ ఎటుపోయిందని ప్రశ్నించారు. మంత్రుల ఇళ్లకు రక్షణనిస్తూ, పేదల ఇండ్లను హైడ్రా పేరుతో కూలుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న రాజ్యసభ సీట్లను కాంగ్రెస్ పార్టీ ఎవరికి కేటాయించిందని అడిగారు. మన పదవులు మనకే రావాలని తెలంగాణ తెచ్చుకుంటే.. ఇప్పుడు ఇతర రాష్ట్రాల వారికి మన పదవులను ఇస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీనీ బీసీ సమాజం క్షమించదని అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్‌లో ఉన్న బీసీ నాయకులు ఆలోచించుకోవాలని హితవు పలికారు. బీసీలకు మరిన్ని మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రూపాయి పతనం.. సామాన్యుడిపై ధరల భారం

డాలర్‌తో పోలిస్తే 100కు చేరువవుతుండటం ఆందోళనకరమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు. పారిశ్రామిక ఇంధన ధరల పెరుగుదల కేవలం గణాంకాలు మాత్రమే కాదని, అవి రాబోయే భారీ ద్రవ్యోల్బణానికి స్పష్టమైన సంకేతాలని హెచ్చరిస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రభుత్వం దీనిని "సాధారణం" అని కొట్టి పారేయవచ్చు కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అత్యంత భయానకంగా ఉందని రాహుల్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రూపాయి పతనం వల్ల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరిగి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక పరిణామాలు ప్రతి సామాన్య కుటుంబం జేబుపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయని రాహుల్ గాంధీ విశ్లేషించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయని, విదేశీ పెట్టుబడులు దేశం నుండి వేగంగా వెనక్కి వెళ్లిపోవడం వల్ల స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ఒత్తిడి పెరుగుతుందని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడానికి ప్రభుత్వం సిద్ధమవుతోందని, ఇది కేవలం సమయం కోసమే వేచి చూస్తున్న వ్యవహారమని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి దేశ ఆర్థిక వ్యవస్థపై ఎటువంటి స్పష్టమైన వ్యూహం గానీ, దిశానిర్దేశం గానీ లేదని, కేవలం మాటలతో కాలం గడుపుతున్నారని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. "ప్రభుత్వం ఏం చెబుతోందనేది ప్రశ్న కాదు.. మీ కంచంలో ఏం మిగిలిందనేదే అసలైన ప్రశ్న" అంటూ రాహుల్ తన ట్వీట్ ద్వారా నిలదీశారు. పెరుగుతున్న ధరలు, పడిపోతున్న రూపాయి విలువ దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కోకపోతే సామాన్యుడి బతుకు మరింత భారమవుతుందని రాహుల్ గాంధీ తన ట్వీట్‌లో స్పష్టం చేశారు.

## పేదలకు బుల్డోజర్లు.. ఒవైసీకి కంఫర్ట్ జోన్లా?

విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తూ ఎంఐఎం పార్టీకి చెందిన నేతల ఆక్రమణలను మాత్రం వదిలేస్తోందని ధ్వజమెత్తారు. తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓ న్యూస్ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ క్లిప్పింగ్ ను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన బండి సంజయ్ ఈ ఇంటర్వ్యూలో రంగనాథ్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ గరీంబోంకో హటావో-ఒవైసీకి బచావో అన్న చందంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. పేదల కోసం బఫర్ జోన్లు, ఒవైసీ కోసం కంఫర్ట్ జోన్లు, పేదలకు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఖీూ), ఒవైసీకి మాత్రం ఫుల్ థ్యాంక్ లెవల్ అనేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ లాజిక్ ఎలా ఉందంటే విద్యార్థులు అక్రమ కాలేజీలో చదివితే అది సామాజిక కోణం, అదే పేదల ఇళ్లు మాత్రం ఆక్రమణలు అంటూ కూల్చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారిక లెక్కల ప్రకారం దాదాపు 200లకు పైగా పేద కుటుంబాల ఇళ్లపైకి మెరుపు వేగంతో కదిలిన హైడ్రా బుల్డోజర్లు సల్కం చెరువు ఎఫ్?టీఎల్ లో ఉన్న ఓవైసీ కాలేజీ విషంలో మాత్రం జాప్యం చేస్తోందన్నారు. ప్రధాని మోడీ పీఎంఏవై ద్వారా పేదలకు గౌరవప్రదమైన నివాసాలు నిర్మిస్తుంటే కాంగ్రెస్ మాత్రం బుల్డోజర్లను పంపిస్తోందని విమర్శించారు. చట్టం రజాకార్ వారసుల కోసం వంగి, పేదలపై మాత్రం విరుచుకుపడితే అ దిపాలన కాదని బలహీనమైన సమర్థన మాత్రమేనని విమర్శించారు.

## రామచంద్ర గూడెం రైతుల కల నెరవేరింది

కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలం లోని రామచంద్ర గూడెం చెరువులోకి గోదావరి నీరు చేరడంతో ఎమ్మెల్యే పసుపు కుంకుమ పూలు చల్లి గంగమ్మ తల్లికి పూజ చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం 20 లక్షల మంజూరు చేస్తానన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి 1,50,000 ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆరు నెలల్లో కాలనీ వరకు బీటీ రోడ్డు తో పాటు లైటింగ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పటేల్ గూడెం గ్రామంలో నీలం గోపాల్ నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు. ఎంతోమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి ద్వారా సొంత ఇంటి కల నెరవేరుతుంది అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ గా మూడు రోజులు పాలు,మూడు రోజులు రాగి జావ అందించడంతోపాటు విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, జూనియర్ కళాశాలలో చదవిన విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని చక్కటి ఆలోచన ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేసేవారు.. అవకాశం వచ్చిన పనులు చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు.

# రైతుల శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం కృషి

చొప్పున రైతు భరోసా నిధులు జమకానున్నాయి. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన రైతు ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని తెలిపారు. పంటలకు మద్దతు ధరతో సహా రూ.500 బోనస్ ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతినెలా రైతుల సంక్షేమం కోసం రూ.5,500 కోట్ల వ్యయం అవుతుందని చెప్పుకొచ్చారు. 20 నెలల్లో రైతుల కోసమే రూ.లక్షా 40 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ప్రతి పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.750 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని ప్రస్తావించారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పండించినా కొంటామని తెలిపారు. కొడంగల్‌లోనూ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని వెల్లడించారు. రైతుల ఆదాయం పెరగాలంటే వరి ఒక్కటే మార్గం కాదన్నారు. రైతులు పంటల మార్పిడికి కృషి చేయాలని సూచించారు. పంటల మార్పిడికి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. పంటల మార్పిడితో రైతులకు మంచి ధర వచ్చేలా చూస్తామని భరోసా కల్పించారు. మిల్లెట్స్, ఆకు కూరలు, పామాయిల్ సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీ అంకాపూర్‌లా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మరికాసేపట్లో రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతుభరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నదాత సంతోషం కోసం అన్నగా బాధ్యత తీసుకున్నానని, రైతును ధైర్యంగా సాగు మడిలో నిలబెట్టేందుకు భరోసా ఇస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఇవాళ ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 70 లక్షల మంది రైతన్నల కోసం రూ.9000 కోట్ల రైతు భరోసా నిధుల విడుదలకు నేడు శ్రీకారం చుడుతున్నామని సిద్ధిపేట జిల్లా నర్మెట గ్రామ వేదికగా మరోసారి మా పాలనలో రైతే రాజు అని రుజువు చేస్తూ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మరికాసేపట్లో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ కర్మాగారం సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభం కాబోతోంది. దీనిపై కూడా సీఎం స్పందించారు. రైతులకు ఆర్థిక సాయంతో చేతులు దులుపుకోవడం కాదు.. కేవలం 17 నెలల వ్యవధిలో పామ్ ఆయిల్ పరిశ్రమ మొదలు పెట్టి, పూర్తి చేసి నేడు రైతు లోకానికి అంకితం చేస్తున్నామన్నారు. దానికి కొనసాగింపుగా రిఫైనరీ యూనిట్?కు శంకుస్థాపన కూడా చేస్తున్నామని వెల్లడించారు. రైతన్నలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (జవీ =వఝుత్ప్త =వ౦౦౧) భరోసా కల్పించారు. అన్నదాత సంతోషం కోసం ఓ అన్నగా తాను బాధ్యత తీసుకున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం ట్వీట్ పెట్టారురైతును ధైర్యంగా సాగులో నిలబెట్టేందుకు తాను భరోసా ఇస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 70 లక్షల మంది రైతన్నల కోసం రూ.9000 కోట్ల రైతు భరోసా నిధుల విడుదలకు నేడు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్ట గ్రామ వేదికగా మరోసారి 'మా పాలనలో - రైతే రాజు' అని రుజువు చేస్తూ ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్థిక సాయం చేసి తాము చేతులు దులుపుకోవడం లేదని.. కేవలం 17 నెలల వ్యవధిలో పామ్ ఆయిల్ పరిశ్రమ మొదలు పెట్టి, పూర్తి చేసి నేడు రైతు లోకానికి అంకితం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. దానికి కొనసాగింపుగా రిఫైనరీ యూనిట్‌కు శంకుస్థాపన చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ముందుకు నడిపిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఉగాది పండుగ తెలుగువారి తొలి పండుగ అని, మన సంస్కృతి, సాంప్రదాయాల్లో సైన్స్ ఇమిడి ఉందని చంద్రబాబు వివరించారు. ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మన ఆచారాలైన వాస్తు, యోగా, ధ్యానం వెనుక శాస్త్రీయత దాగి ఉందని, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఇవి దోహదపడతాయని అన్నారు. గతంలో తాను ఐటీ ప్రాముఖ్యతను గుర్తించి ప్రోత్సహించడం వల్లే నేడు తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి నూతన సాంకేతికతలను అందిపుచ్చుకుని భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. తాను కూడా సెల్ ఫోన్ ద్వారానే పాలన సాగిస్తూ, టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటున్నానని తెలిపారు. 2024కు ముందు రాష్ట్రంలో పండుగలు కూడా జరుపుకోలేని భయానక వాతావరణం ఉండేదని, అరాచకాలు, విధ్వంసంతో ప్రజలు విసిగిపోయారని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలనే సంకల్పంతో జనసేన, బీజేపీతో కలిసి ఎన్డీయే కూటమిగా ఏర్పడి ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 21 నెలలుగా సమ్మిళిత సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మందిని పైకి తీసుకురావడానికి, ఆర్థికంగా నిలదొక్కుకున్న 10 శాతం మంది చేయూతనివ్వాలని కోరుతూ 'మార్గదర్శి బంగారు కుటుంబం' అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. యువత భవిష్యత్తుకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఉగాది పండుగ సందర్భంగా చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఇకపై ప్రతి ఏటా ఉగాది రోజున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 10,060 ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేశారు. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, హోంశాఖ, ఉన్నత విద్య, ఇంజనీరింగ్ వంటి పలు విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మే 15 నుంచి అక్టోబర్ 15 మధ్య ఈ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి నియామక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.

# ఆరు కాదు అర గ్యారెంటీ అమలు కాలే.. ప్రైవేట్ బిల్లుకు రెడీ

ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు వెళ్లానన్నారు. ఆ ముందురోజే ఆదిలాబాద్ జిల్లా అర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి తన పంట కష్టాలను చెప్పుకుంటూ మీడియాముందు కన్నీటి పర్యంతమయ్యాడని గుర్తుచేశారు. నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా తన సోయాబీన్ పంటను కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడన్నారుకాంగ్రెస్ సర్కారు ఇట్లాగే పంటను కొనకుండా వేధిస్తే, తనకు మరణం తప్ప మరోమార్గం లేదని రోదించాడని తెలిపారు. ఆ తర్వాత కూడా గణపతికి రుణమాఫీ కాక, రైతుభరోసా రాక, అప్పుల బాధ తీవ్రమై మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. గణపతిది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యేనని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో రైతుబంధు పాలనపోయి.. రాబందుల పాలన వచ్చిందని విమర్శించారు.రు గ్యారంటీల పేర్లు చెప్పి అడ్డగోలుగా ఓట్లు వేయించుకొని రాష్ట్రంలోని అన్నివర్గాలను మోసం చేసిన ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెడుతున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణ భవన్‌లో పార్టీకి చెందిన న్యాయ నిపుణుల బృందం, లీగల్ సెల్‌తో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తొలిరోజే ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీల అమలు ఫైలుపై సంతకం చేశారని.. అభయహస్తం చట్టానికి మార్గాన్ని సుగమం చేస్తూ తొలి ఫైల్‌పై సంతకం చేశారని.. తర్వాత సంతకం పెడుతూ ఫొటోలకు ఫోజులు ఇచ్చారని.. అల్టిమేట్‌గా సంతకం పెట్టారని ఆరోపించారు. వారం రోజుల తర్వాత అప్పటి రాష్ట్ర గవర్నర్‌తో అసెంబ్లీ ఉభయ సభల సమావేశంలో ఫైల్‌పై సంతకం అయిందని చెప్పించారని అన్నారు. కానీ, 800 రోజులైనా 6 గ్యారంటీల అమలకు అతీగతి లేకుండాపోయిందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వచ్చే శుక్రవారం ఉభయ సభల్లోనూ ఈ బిల్లు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. స్పీకర్ కార్యాలయాన్ని, మండలిలో చైర్మన్ కార్యాలయంలో కలిసి ఈ బిల్లును అనుమతించాలని కోరుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ బిల్లును సభలో అనుమతించాలన్నారు. గతంలో ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రభుత్వం ఆమోదించి ప్రజల పట్ల చిత్తశుద్ధిని చాటుకుందని తెలిపారు. పాలకపక్షం, ప్రతిపక్షం రెండూ కోరితే ఆమోదం ఈజీగా జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు ఇలా ప్రతి వర్గం తరఫున ఈ బిల్లును ప్రతిపాదిస్తున్నామని చెప్పారు. ప్రపంచ ఎన్నికల చరిత్రలోనే అతిపెద్ద ఫ్రాడ్ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టోనని అన్నారు. అందుకే తమ సీనియర్ నాయకులు, న్యాయ నిపుణులు, మాజీ అడ్వకేట్ జనరల్‌తో కూర్చొని ప్రైవేట్ మెంబర్ బిల్లును తయారు చేశామని చెప్పారు. రేవంత్ సంతకం పెట్టిన ఫైల్ ఇప్పటివరకు దొరకడం లేదంట అని.. తప్పకుండా దాన్ని కూడా వెతుకుతాం, పట్టుకుంటామని అన్నారు. రాను పోను ఢిల్లీ విమానంలో ఎక్కడైనా పోగొట్టుకున్నారా? ఢిల్లీ విమాన పర్యటనలో ఎక్కడైనా తప్పిపోయిందా? ఎఫ్ఎస్ఎల్ అగ్ని ప్రమాదంలో కాలిపోయిందా? లేదా మొదటి సంతకమే మోసంతో మొదలైందా? అనేది తేలాల్సి ఉన్నదన్నారు. ఇప్పటికే మూడు బడ్జెట్లు అయిపోయాయని.. మిగిలింది ఒక్కటేనని.. నెక్ట్స్ ఇయర్ బడ్జెట్ ఎట్లాగో ఎలక్షన్ బడ్జెట్ అని.. దానికి అర్థం పర్థం ఉండదని అన్నారు. బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత అన్ని పార్టీల నేతలను కలుస్తామని.. మద్దతు ఇవ్వాలని కోరుతామని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ వచ్చే అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టబోతున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మేము సభలో బిల్లు ప్రవేశపెట్టేలా అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నామన్నారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే కాబట్టి ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇవ్వాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారు. అభయహస్తం అనే దస్త్రంపై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారని గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీలపై సంతకం జరిగిందని చెప్పించారు. కానీ ఆరు గ్యారంటీలపై సీఎం సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయిందని ఆరోపించారు. NTR టైమ్‌లో ప్రైవేట్ బిల్లు ఆమోదించి చట్టం చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. మా బిల్లు చట్టమైతే కచ్చితంగా మహిళలకు రూ.2500, రూ.4 వేలు, రైతుభరోసా రూ.15 వేలు, విద్యార్థులకు విద్య భరోసా కార్డులు, వంటి మొదలైన హామీలన్నీ హక్కుగా వస్తాయన్నారు.

# భారత్‌కే కాదు.. మొత్తం ప్రపంచానికే ఇది ఆందోళనకరమైన విషయం

భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ సంక్షోభం వల్ల తలెత్తే పరిణామాలను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉంటూనే, శాంతి స్థాపన కోసం దౌత్య ప్రయత్నాలను ముమ్మరం చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచం ఒక క్లిష్టమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, యుద్ధ వాతావరణం వల్ల అంతర్జాతీయ శాంతికి విఘాతం కలుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. "యుద్ధం దేనికీ పరిష్కారం కాదు.. చర్చలు, దౌత్యంతోనే సమస్యలను పరిష్కరించుకోవాలి" అని ప్రధాని మోడీ గతంలో చెప్పిన మాటలను రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు అన్ని దేశాలు దౌత్యపరమైన చొరవ చూపాలని కోరారు. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన (జతీబఎవ ాఱశ్రీ) మరియు ఎరువుల (ఖీవతీఱశ్రీఱఓవతీం) ధరలు పెరిగే ప్రమాదం ఉందని, ఈ సంక్షోభం భారత్‌పై పడకుండా ప్రధాని మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని, ఉద్రిక్తతలను తగ్గించేందుకు అవసరమైన అన్ని రకాల దౌత్య ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని రక్షణ మంత్రి పునరుద్ఘాటించారు. ఆధునిక యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలను, సైబర్ స్పేస్‌ను దెబ్బతీస్తున్నాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. నేటి రోజుల్లో యుద్ధం అంటే కేవలం సరిహద్దుల్లో జరిగే ఘర్షణ మాత్రమే కాదని అన్నారు. యుద్ధం సరిహద్దులను దాటి ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార భద్రతలో భాగమయ్యాయని పేర్కొన్నారు. వాటి ద్వారా ఒక దేశం మరో దేశాన్ని బలహీనపరిచే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి దేశపౌరుడు అన్ని సమయాల్లో దేశ రక్షణకు సిద్ధమై ఉండాలని కేంద్రమంత్రి పిలుపునిచ్చారు. ఆధునిక యుద్ధాలకు అనుగుణంగా దేశంలో ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా సాయుధ దళాలకు ఆధునాతన, స్వదేశీ ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశ రక్షణలో యువత తనవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్‌లోని సైనిక పాఠశాల ఆవిర్భావ దినోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, యువత దేశం కోసం ఎటువంటి సమస్యనైనా ఎదుర్కోగలిగేలా క్రమశిక్షణ, మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. సైన్యం, పౌరులు బలంగా ఉంటేనే దేశం ముందుకు సాగుతుందని అన్నారు. దేశ రక్షణలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎన్‌సీసీలో ప్రవేశాల సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. గతంలో 17 లక్షలుగా ఉన్న నియామకాలను 20 లక్షలకు పెంచుతున్నట్లు వెల్లడించారు. పీపీపీ నమూనాలో దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సైనిక పాఠశాలల్లో బాలికలు ఎక్కువ సంఖ్యలో చేరుతున్నారని, ఇది చారిత్రాత్మక ముందడుగు అన్నారు. ఇది దేశ 'నారీ శక్తి'ని మరింత బలోపేతం చేస్తోందని అన్నారు.

# సిద్దిపేటకు నిధులివ్వని సీఎం రేవంత్ ఏ ముఖం పెట్టుకుని వస్తావ్!

హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ అని, దానిని ఆదివారం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారని అన్నారు. కానీ, ప్రజల మనోఫలకాల మీద తమ పేరు ఎప్పటికీ ఉంటుందన్నారు. సిద్దిపేట జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముందే జిల్లాకు మంజూరై, రద్దు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1,070 కోట్ల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు హరీశ్‌రావు.. సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన బహిరంగ లేఖను శనివారం సిద్దిపేటలో విడుదల చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీకి కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాణాధారమన్నారు. కాళేశ్వరాన్ని, కూలేశ్వరం అని అంటున్న రేవంత్ తన వైఖరి మార్చుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక సిద్దిపేటలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. సిద్దిపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి రూ.1,170 కోట్లు అర్ధంతరంగా రద్దు చేశారని హరీశ్ తెలిపారు. వీటిలో పశువైద్య కళాశాలను రేవంత్ కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. ఇది ముఖ్యమంత్రి చేయాల్సిన పనేనా?, ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటకు వస్తున్నారు? అని ప్రశ్నించారు. కాగా, సిద్దిపేట నియోజక వర్గంలో 22,819 మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతులకు దాదాపు రూ.300 కోట్ల రుణమాఫీ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజక వర్గంలోని రైతులకు మూడుసార్లు ఎగ్గొట్టిన దాదాపు రూ.170 కోట్ల రైతుభరోసా డబ్బులు చెల్లించాలని కోరారు. తమ శ్రమ ఫలితంగానే సిద్దిపేట జిల్లా నర్మెట్టలో రూ.300 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ సిద్ధమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. "మాదేమో శ్రమ ఫలితమైతే మీదేమో శిలాఫలకాల వంతా?" అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. సిద్దిపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులను రద్దు చేశారని, రుణమాఫీ, రైతుభరోసాలో లోపాలున్నాయని వివరిస్తూ.. ఆయన బహిరంగ లేఖను విడుదల చేశారు. తన లేఖకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాల న్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరంగా ఆరోపించిన సీఎం.. ఆ కాళేశ్వరం ఫలితంగానే ఇక్కడ పామాయిల్ పంట, ఫ్యాక్టరీ వచ్చాయనే విషయాన్ని గ్రహించాలని పేర్కొన్నారు. కాళేశ్వరం కాలువ ద్వారానే ఈ ఫ్యాక్టరీ సమీపంలో 20కోట్ల లీటర్లతో స్టోరేజీ రిజర్వాయర్ తవ్వించామని గుర్తు చేశారు. ఈ నీళ్లతోనే ఫ్యాక్టరీ నిర్వహణ జరుగుతుందని చెప్పారు.

# కాంగ్రెస్ ది అభివృద్ధి కాదు.. అంతా అవినీతే

అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం రూ.7000 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేయడమే కాకుండా.. పేదల ఇళ్లను కూలగొట్టడం సరికాదన్నారు. దీనిని ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటామన్నారు. మూసీ పక్కన ఉన్న అక్రమ కట్టడాలపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. పేదల పక్షాన ఎవరూ లేరని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. హైదరాబాద్ నగరం సుందరీకరణ కావాలి కానీ.. అది పేదల ఇళ్లను, వారి జీవితాలను దెబ్బతీసేలా ఉండకూడదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి ఏమీ ఉండదని, అంతా అవినీతే కనిపిస్తోందన్నారు. కేసీఆర్ రూ.లక్షన్నర కోట్లతో కాళేశ్వరాన్ని నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి దానిని మూసేశ్వరంగా మారుస్తున్నారని విమర్శించారు. చివరికి తెలంగాణను అభివృద్ధి చెందకుండా మూసేస్తారని దుయ్యబట్టారు. ఇక ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లో ఇరిగేషన్ రంగ నిపుణులు వెదిరె శ్రీరామ్ ప్రజల ఇళ్ల కూల్చివేతలపై కొన్ని ప్రత్యామ్నాయాలను వివరించారు. మూసీనదిలో కాలుష్యం, డ్రైనేజీ వ్యర్థాలు కలవకుండా శుద్ధిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మూసీనీటి నుంచి రైతులు స్వచ్ఛమైన పంటలను పండించినపుడు మూసీ పునరుజ్జీవం సక్సెస్ అయినట్లుగా భావించాలన్నారు. సిటీ ఏరియాలో మాత్రమే శుద్ధి చేస్తే పైనుంచి వచ్చే సీవరేజ్ అంతా ఎక్కడికి పోతుందన్న ఆలోచన లేకుండా ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌కు తాము వ్యతిరేకం కాదని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పష్టం చేశారు. అయితే మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లు కూలగొట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ చేసే అభివృద్ధి ఏమీ ఉండదని, అంతా అవినీతే ఉంటుందని విమర్శించారు. లక్షన్నర కోట్ల రూపాయిలతో కేసీఆర్ కాళేశ్వరం అంటే,.. ఇప్పుడు రేవంత్ మూసేశ్వరం అంటున్నారని సెటైర్లు వేశారు. ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడలోని ఓ హోటల్‌లో మూసీ పునరుజ్జీవం-వాస్తవాలు అంశంపై రాంచందర్ రావు అధ్యక్షతను చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంచందర్ రావు మాట్లాడుతూ.. ఎ?న్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలకే నిధులు లేవంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. మరి మూసీ ప్రక్షాళనకు నిధులు ఎక్కడ నుంచి తీసుకొస్తుందో అని ప్రశ్నించారు. మాజీ మంత్రి ఆర్‌కే రోజా విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక జనం నవ్వుతున్నారని సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. 'జగనన్న పాలనలో ప్రతి పేదవాడు,ఉద్యోగి, రైతు, సంతోషంగా ఉన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక మొదటి రోజు నుంచి సూపర్ సిక్స్ అని ,మ్యానిఫెస్టోలో పెట్టారు. సూపర్ సిక్స్‌తో సూపర్ మోసం చేశారు. 18 ఏళ్లు దాటిన మహిళలకు 1500 ఇస్తామని,మోసం చేశారు. రైతులుకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఎక్కడైనా ఇచ్చారా..? ఏవిధంగా సంతోషంగా ఉంటారు. నిరుద్యోగ భృతి మూడు వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఎవరు సంతోషంగా లేరు.

## ఇచ్చిన హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులు



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ, ప్రజల బతుకులను ఆగం చేస్తూ, భావితరా ల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక, కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర పిలుపు మేరకు "అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమంను అడ్డుకోవాలని చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ యొక్క అరెస్టులకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు భయపడరు... రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వ మొండి వైఖరిని ప్రజల్లో ఎండగడతాం..... కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,కౌన్సిలర్ చంద్రశేఖర్, బిజెపి నాయకులు పాండు తదితరులు ఉన్నారు..

## దానం నాగేందర్, స్పీకర్‌కు నోటీసులు ఇచ్చిన తెలంగాణ హైకోర్టు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పట్ల స్పీకర్ ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విచారణ నేపథ్యంలో దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేశాడని, అతడిని అనర్హుడిగా ప్రకటించాలని న్యాయమూర్తిని కోరిన పిటిషనర్ తరపు న్యాయవాది ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్, స్పీకర్‌కు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీ వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు

## శేరిలింగం పల్లి నియోజక వర్గం వెంకటేశ్వర నగర్ డివిజన్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన ప్యానెల్ సభ్యులు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** అధ్యక్షులు గా కొత్తకోట మల్లేశ్ , జనరల్ సెక్రటరీ గా వెంకటేష్ యాదవ్ , ట్రెజరర్ వీరేశ్ గార్లు మరియు డివిజన్ నాయకులు రాములు, నరసింహ, జోగారావు, సోపాన్ రావు, శ్రీశైలం, శంకర్, పరమేశ్ గౌడ్, రవి, వివేకానంద నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చందు తదితరులు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది గెలుపొందిన సభ్యులను +ఎ= అభినందించి శాలువాలతో సత్కరించడం జరిగింది...

## మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన సూరం రవీందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి వారిని సన్మానం చేయడం జరిగింది..







**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** కాంగ్రెస్ పార్టీకి మరిన్ని సేవలు చేయాలని కిష్టంపేట తాండూర్ సుభద్ర కాలనీ గ్రామపంచాయతీ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కిష్టంపేట తాండూర్ సుభద్ర కాలనీ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మోమినాలి సుభద్ర కాలనీ వార్డ్ మెంబర్ వేణు సోషల్ మీడియా తాండూర్ మండల్ కోఆర్డినేటర్ దుర్గం మహేందర్ దామయ్య ఇందూరు గట్టయ్య చీూఖ× నాయకులు కోయడ రవి కోహిల్ కోఫ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువ నాయకులు లితదితరులు పాల్గొన్నారు.

## భరత మాత ముద్దు బిడ్డలు షిహీద్ భగత్ సింగ్ రాజు సుకుదేవు ల బలిదాన్ దివస్ వర్థంతి



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** సందర్భంగా దుండిగల్ భగత్ సింగ్ యువసేన ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది .. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువసేన అధ్యక్షులు గొట్టిముకల రవీందర్ అధ్యక్షులు ఆకుల విజయ సాయి కోశాధికారి దారా మహేష్ కమిటీ సభ్యులు మరి ప్రమోద్ మాజీ కౌన్సిలర్ అమరం గోపాల్ రెడ్డి మాజీ వార్డ్ మెంబర్ ఆకుల మల్లేష్ జక్కుల మల్లేష్ లద్దిపీర్ల సుధాకర్ చీ వెంకటేష్ ఎరుకల కృష్ణ నామాల నరేష్ కుమ్మరి రమేష్ అవధూత సత్యనారాయణ తురాయి భాను తలారి రాజ్ కుమార్ సతీష్ బజరంగ్దళ్ కు సంబంధించిన యువకులు ఈ నాగరాజు శివకుమార్ శ్రీనివాస్ యాదవ్ నవీన్ దేవరాజ్

## తండ్రి మరణించిన పరీక్షలు రాసిన విద్యార్థి



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం అమరవాయి గ్రామంలో తండ్రి మరణించిన పరీక్షకు హాజరైన విద్యార్థి. తండ్రి కరీం నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించిన పదవ తరగతి పరీక్షలు రాస్తున్న కుమారుడు సమీర్. తండ్రి అంత్యక్రియలు కాకముందే పరీక్షా సమయం కావడంతో ఇంటిదగ్గర తండ్రి మృతదేహం ఉండగానే బాధను దిగమింగుకొని పరీక్షకు హాజరైన సమీర్. గ్రామస్తుల హృదయాలను కలిచి వేస్తున్న సంఘటన.

## ఏప్రిల్ 23న, చలో సెంట్రల్ లేబర్ కమిషనరేట్ ( హైదరాబాద్ )ముట్టడి.

ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి. జమ్మి చెడు కార్తీక్

సాధించుకున్న హక్కులను నిలబెట్టుకుందాం - వాటి అమలుకై పోరాడుదాం




గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించి ఏప్రిల్ నుండి అమల్లోకి తేనున్న నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు జరపలేమంటూ అసెంబ్లీ ద్వారా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్ ను 2019-20 మధ్యకాలంలో పార్లమెంట్ చేత ఆమోదింపజేసుకొని 2025 నవంబర్ 1న నోటిఫై చేసింది. నోట్ ఫై చేసిన కోడ్స్ ను 2026 ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేస్తామని ప్రకటించింది అని తెలిపారు. ఈ పరిస్థితుల్లో దేశ కార్మిక వర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రకార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైన వారి మౌలిక హక్కుల హననానికి దోహదంచేసే లేబర్ కోడ్స్ను పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు మార్చి 16 నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోర్సును అమలు చేయలేమని తీర్మానం చేసి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని ×ఖీుఖ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది అని తెలిపారు. రేపు జరగబోయే చలో సెంట్రల్ కమిషనరేట్ (హైదరాబాద్) ముట్టడిని పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాం

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ - బకాయిల చెల్లింపులలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని వీడి వెంటనే బకాయిలను చెల్లించాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు 2026-27 ల్లో ఐదవ రోజు నిర్వహించిన ప్రశ్నోత్తరాలలో భాగంగా "రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు - పెండింగ్ బకాయిల చెల్లింపు" లపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల గొంతుకై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....**



రాష్ట్రంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు తమకు అందాల్సిన బెనిఫిట్స్ - బకాయిల చెల్లింపు పై ధర్నాలు చేస్తూ ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు 30 - 40 సంవత్సరాలు తమ జీవితాన్ని ధారపోసి రాష్ట్ర అభివృద్ధిలో, రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులై ప్రభుత్వం వద్ద రూపాయి, రూపాయి కూడ పెట్టుకున్న డబ్బులను చెల్లించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలతో ఉద్యోగులలో ఒక అభద్రత భావం ఏర్పడింది.ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను చిన్న చూపు చూస్తా ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెంటనే సిపిఎస్ విధానానికి బదులు ఓపీఎస్ విధానాన్ని తీసుకొస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినాక ఎక్కడ దాని ప్రస్తావనే లేదు. గతంలోనే పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు పదివేల కోట్ల బకాయిలు ఉన్నట్లు ప్రభుత్వమే చెప్పింది, నెలకు 700 కోట్లు ఇస్తామన్న దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. రిటైర్డ్ ఉద్యోగులు ప్రతిసారి కోర్టులను ఆశ్రయిస్తేనే, కోర్టు మార్గదర్శకత్వంలోనే బకాయిలను పొందే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. దాదాపు 30 మంది రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయారు. ఇందులో భాగంగా ఉప ముఖ్యమంత్రి సొంత జిల్లా ఆయన ఖమ్మం జిల్లాకు చెందిన మైసయ్య అనే పోలీసు ఉద్యోగి ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్ లు రాక ఆరోగ్యం బాగా లేక చనిపోగా, జనగామ జిల్లాకు చెందిన శ్రీనివాస్ అనే ఉద్యోగి తమ గోడును మా నాయకులు హరీశ్ రావు దృష్టికి తీసుకురాగా హరీష్ రావు మాట్లాడిన తర్వాతనే 29 లక్షల రూపాయల బకాయిలను చెల్లించారు. ఇకనైనా ప్రభుత్వం పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా ఇచ్చేలా "ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ - బకాయిల చెల్లింపు" లపై స్పష్టమైన సమాధానం చెప్పాలి.

## రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు అందుకున్న కర్క నాగరాజు




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ కు చెందిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి మరియు పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ సమ్మాన్ అవార్డు 2026 అందుకున్నారు. కలకత్తా నగరం లోని బెహెల శరత్ సదన్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును భారత మాజీ ఫుట్ బాల్ ప్లేయర్ మెహతాబ్ హుస్సేన్ చేతుల మీదుగా అందుకున్నారు.సోషల్ సర్వీస్ మరియు ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగియరీ లో ఎంపికయ్యారు. అనంతరం అవార్డు గ్రహీత కర్కనాగరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తను చేసిన సామజిక సేవలు మరియు ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు నన్ను రాష్ట్రీయ సమ్మాన్ అవార్డుకు ఎంపిక చేసినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తో నా పై మరింత భాద్యత పెరిగిందన్నారు. నాకు చాలా గర్వంగా మరియు భావోద్వేగంగా ఉంది. రాష్ట్రీయ సమ్మాన్ అవార్డు 2026 అందుకోవడం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, నా ప్రయాణంలో నాకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి గుర్తింపు. కలకత్తా నగరంలో మాజీ భారత మాజీ ఫుట్ బాల్ ప్లేయర్ నుండి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం నాకు చాలా గౌరవంగా ఉంది. ఈ క్షణం నా జీవితంలో అత్యంత చిరస్మరణీయమైన మైలురాళ్లలో ఒకటిగా నిలిచిపోతుంది. సామాజిక సేవ మరియు ట్రేడ్ యూనియన్ నాయకత్వం కోసం ఈ అవార్డు కార్మికుల సంక్షేమం మరియు సమాజ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయాలనే నా నిబద్ధతను బలపరుస్తుంది. నాయకత్వం అనేది పదవి గురించి కాదు, బాధ్యత, అంకితభావం మరియు సేవ గురించి అని నేను గట్టిగా నమ్ముతున్నాను. ప్రతి సవాలులో నాకు తోడుగా నిలిచిన కార్మికులు, మద్దతుదారులు మరియు నా కుటుంబ సభ్యులందరికీ నేను ఈ గౌరవాన్ని అంకితం చేస్తున్నాను. వారి ప్రోత్సాహం మరియు నమ్మకం నా గొప్ప బలం.నా ప్రయత్నాలను గుర్తించినందుకు అవార్డు నిర్వాహకులకు కూడా నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ గుర్తింపు నన్ను మరింత అభిరుచి మరియు సమగ్రతతో పనిచేయడం కొనసాగించడానికి ప్రేరేపిస్తుంది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెంగాలీ సినీ నటులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చి 26 నెలలు గడుస్తున్నా, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు.






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** పైగా అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు ఆడుతూ ప్రజలను మోసం చేస్తోందిలి రైతు, యువ, దళిత, బీసీ డిక్లరేషన్ల పేరుతో ఓట్లు దండుకుని నేడు వారిని విస్మరించింది. సుమారు ?8,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించక విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారు. రైతు భరోసా లేదు, దివ్యాంగులు, మహిళలకు పెన్షన్లు లేవు, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ గురించి పట్టించుకునే నాథుడే లేడు. ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజల పక్షాన బిజెపి చేపట్టిన 'అసెంబ్లీ ముట్టడి'ని అడ్డుకోవడం వీరి నియంతృత్వ ధోరణికి నిదర్శనం. 150 మంది మహిళలు సహా 800 మందికి పైగా బిజెపి కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలీసుల నిర్బంధాలతో మా ఉద్యమాన్ని ఆపలేరు. మీరు ఇచ్చిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాల్సిందే. ప్రజల పక్షాన బిజెపి పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుంది.


## గోపనపల్లిలో అక్రమ నీటి తరలింపు తీవ్ర తాగునీటి సంక్షోభం, ఎమ్మార్వోకు గ్రామస్థుల ఫిర్యాదు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** శేరిలింగంపల్లి మండలం పరిధిలోని గోపనపల్లి గ్రామంలో భూగర్భ జలాల అక్రమ వినియోగం, ట్యాంకర్ల ద్వారా నీటి తరలింపుల కారణంగా తీవ్ర తాగునీటి సంక్షోభం నెలకొంది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఈ సమస్యపై గ్రామస్థులు పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ పరిస్థితి మరింత విషమించిందని తెలిపారు. గ్రామ పరిధిలో పెద్దఎత్తున బోర్లు ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని వాణిజ్య అవసరాల కోసం తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ప్రభావంతో భూగర్భ జల మట్టాలు గణనీయంగా పడిపోయి బోర్లు ఎండిపోయాయి. ప్రస్తుతం 1200 నుంచి 2000 ఫీట్లు బోర్లు వేసినా నీరు అందని పరిస్థితి నెలకొంది. ఫలితంగా గ్రామ ప్రజలు రోజువారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు గ్రామస్థులు ట్యాంకర్లను అడ్డుకుని నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ తాత్కాలిక చర్యలకే పరిమితమైందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిపై సోమవారం (23-03-2026) గోపనపల్లి గ్రామస్థులు శేరిలింగంపల్లి ఎమ్మార్వో మహిపాల్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసి అక్రమ నీటి తరలింపును అరికట్టడంతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి విచారణ జరిపి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజు నాయక్, మూలగిరి శ్రీనివాస్, సురేందర్, శివకుమార్, వేణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## "హైడ్రా రంగనాథ్" మీరు గెలిచారు...

మొదట్లో హైదరాబాదులో అభద్రతా భావం ఉండేది హైడ్రా పై 2024 లో హైడ్రా ఏర్పడి రంగనాథ్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టినప్పుడు హైడ్రా పై ఆయన పై చేసిన హంగామా అంత ఇంత కాదు ప్రతిపక్ష పార్టీలు.



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** హైడ్రా కూల్చివేతల పై రోజుకో రాగం అన్నట్టు సాగింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ డబ్బులు ఇచ్చి పైడ్ ఆర్టిస్టులతో హైడ్రా పై విషం కక్కుతూ ఎప్పుడు అలజడి రేపే ప్రయత్నం చేశారు హైదరాబాద్ అంత... కట్ చేస్తే 2026 మార్చ్ కి వచ్చే సరికి హైదరాబాద్ లో 91% ప్రజలకు హైడ్రా పై తమ అభిప్రాయం మార్చుకున్నారు. హైదరాబాద్ లో ఎక్కడైనా జాగా కొనాలన్న అన్ని నిబంధనలు పాటిస్తూ కొనుగోలు చేస్తున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేసిన. పార్కులు, ఫుట్పాత్ లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే హైడ్రాకు వెంటనే పిర్యాదు చేస్తున్నారు. హైడ్రా అనేది మన కోసమే అనే భావనకు వచ్చారు నగర వాసులు. ప్రజలలో ఇలాంటి మార్పుకు కారణం ? హైడ్రా ద్వారా ఊపిరిపోసుకున్న చెరువులు. హైడ్రా ద్వారా కబ్జా కోరల్లో ఉన్న పార్కులను గుర్తించి వాటికి విముక్తి కల్పించారు. హైడ్రా ద్వారా ప్రభుత్వ భూములను గుర్తించి కబ్జాదారుల నుండి కాపాడారు...

## కార్యక్రమానికి పోనివ్వకుండా ఉదయాన్నే 5:30 ని!! లకు ఇంటికి వచ్చి నిద్రలేపి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** చలో అసెంబ్లీ" అనేది తెలంగాణలో ఒక నిరసన నినాదం మరియు ప్రదర్శన. ఇందులో నిరసనకారులు నిరుద్యోగం, గృహవసతి, లేదా విధానపరమైన హామీల వంటి సమస్యలపై ప్రభుత్వ చర్యను డిమాండ్ చేస్తూ శాసనసభ వైపు కవాతు చేస్తారు. బీజేపీ వంటి ప్రతిపక్ష పార్టీలు లేదా కార్మిక సంఘాల నేతృత్వంలో జరిగే ఈ చర్యల ఫలితంగా భారీ పోలీసు భద్రత, బారికేడ్లు మరియు అరెస్టులు చోటుచేసుకుంటున్నాయని ఇటీవలి నివేదికలు చూపిస్తున్నాయి. పేదోళ్ల బ్రతుకులు మారుస్తామని చెప్పి 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీ గ్యారంటీలను గాడి తప్పించి ఇప్పుడు పేదోళ్ల పొట్టకొట్టే విధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ రోజు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు అన్న నేతృత్వంలో చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని భగ్నం చేయాలని మాలాంటి నాయకులను, కార్యకర్తలను ఎంతమందిని అరెస్ట్ చేసినా అసెంబ్లి ముట్టడి కార్యక్రమం విజయవంతం అవుతుంది భారత్ మాతకి జై

## నిరంతర విప్లవ ఉత్తేజం షాహిద్, భగత్ సింగ్...(TNSF)



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా ుచీూఖీ- ×ఖీుఖ ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ దగ్గర భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ుచీూఖీ- రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్. ×ఖీుఖ జిల్లా కార్యదర్శి కార్తీక్, మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా భారతదేశంలో స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, నేటి విద్యార్థి, యువతకు ఆదర్శప్రాయమని విద్యార్థి దశ నుంచే దేశభక్తి భావాలు అలవర్చుకోవాలని వారు అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీ పీడనల నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటంలో భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛాకాంక్షని రగిల్చి, స్వరాజ్యసాధన పోరాటంలో చిరు ప్రాయంలోనే తన ప్రాణాలను దేశ స్వాతంత్ర్యం కోసం అర్పించారని ఉరితాళ్ళను పూలమాలగా స్వీకరించారన్నారు,యువతకి స్ఫూర్తి-నిత్య చైతన్య దీప్తి విప్లవ జ్యోతి అని కొనియాడారు,భగత్ సింగ్ ఈ పేరు వింటే చాలు, యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది. ఆయన ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపింది. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, చరిత్రలో నిలిచిపోయిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు,భగత్ సింగ్ పేరు వింటేనే ప్రతి భారతీయుడి రోమాలు నిక్కబొడుచుకుంటాయి అని చిన్నప్పటి నుంచి విప్లవ భావాలకు ఆకర్షితుడై భగత్ సింగ్ ను ఆయన పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థి,యువత ఆదర్శంగా తీసుకోవాలని వారి ఆశయ సాధనకు కృషి చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ుచీూఖీ- జిల్లా కార్యదర్శి ఆనంద్, మహేష్, సామాజిక కార్యకర్త రైల్వే రాజు, ×ఖీుఖ నాయకులు శ్రీనివాసులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నార?

## ఆరు గ్యారంటీల ప్రైవేట్ మెంబర్ బిల్లు నోటీసులను స్పీకర్, అసెంబ్లీ సెక్రటరీకి అందజేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** ఈ బిల్లు ద్వారా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కలుగుతుందని, ఈ సమావేశాల్లోనే ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి అనుమతించాలని స్పీకర్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం



# గద్వాల జిల్లాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని

### జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వన్ బాషా షేక్ కి సమస్యల పరిష్కారం డిమాండ్ లతో భీమ్ ఆర్మీ వినతి పత్రం అందజేత



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి మాచర్ల ప్రకాష్ భీమ్ ఆర్మీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు మెల్లచెరువు వర్షిత్ మాట్లాడుతూ గట్టు ఎత్తుపోతాల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి 30 వేల ఎకరాల అయకట్టుకు నీరు అందించాలి అని వారు అన్నారు. ఇల్లిగల్ సీడు పత్తి ఆర్గనైజర్ వ్యవస్థను రద్దు చేయాలి, 2005 విత్తనపత్తి చట్టాన్ని అమలు చేయాలి.. కంపెనీలు నేరుగా రైతులతో అగ్రిమెంట్ చేసుకోవాలిగట్టు నుండి గద్వాలకు వెళ్లే రూటులో భారత్ మాల రోడ్డు అండర్ బ్రిడ్జ్ పాస్ నిర్మాణం చేయాలి.బిటి రోడ్లు గుంతలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు, నాన్యమైన బిటి రోడ్లు వేయకుండా నాసిరకనంగా వేసి అవినీతి జరుగుతుంది, రోడ్ల ఇరువైపులా కళ్ళ చెట్లు తొలగించాలి,,,, రోడ్ల సక్రమంగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రజల ప్రాణాలు పోతున్నాయి నాణ్యమైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారుఅక్రమ మట్టి, అక్రమ ఇసుక తరలింపు అరికట్టాలిఅనుమతులు లేకుండా అక్రమ వెంచర్లు వేసి, ప్లాట్లు విక్రయించి ప్రజలను సమస్యలలో ఇరికిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల మీద చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు, భూధన్ భూములు,చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయి ఇవి తహసీల్దార్ ల ప్రమేయంతోనే జాతుగుతున్నాయి జిల్లా మొత్తం ఎన్ని భూములు ఉన్నాయో అన్నిటిని ప్రక్షాళన చేయాలి పేదలకు ఇచ్చిన భూములు అన్యక్రాంతం అయ్యాయి కావున ప్రక్షాళన చేసి వారికీ చేరేలా చర్యలు తీసుకోవాలి.జిల్లాలో అక్షరాస్యత 49% శాతం ఉన్నది, ఇక్కడ ప్రభుత్వ పారశాలలో పని చేసే ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ మరియు అనేక వ?

# తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగానికి, నిర్మాణ రంగానికి కొత్త ఊపిరి పోసిన ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు: గాదె శివ

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాయి.

1. 375 గజాల వరకు జీ ం6 అంతస్తులకుభవనాలకు అనుమతి ఇవ్వడం,
2. 500 గజాల నివాస స్థలంలో రోడ్డు వెడల్పును అనుసరించి
40 ట్ రోడ్డుకి జీ ం8,
60 ట్ రోడ్డుకి జీ ం9,
80 ట్ రోడ్డుకి జీ ం10 వరకు అంతస్తులకు అనుమతులు కల్పించడం నిర్మాణ రంగానికి గొప్ప ప్రోత్సాహం.ఱ= వినియోగాన్ని సులభతరం చేసి, భూ యజమానులు మరియు బిల్డర్లకు మరింత అవకాశాలు కల్పించింది ఇది కేవలం బిల్డర్లకే కాదు---సాధారణ ప్రజలకు కూడా ఒక గొప్ప అవకాశం. గృహ కొనుగోలు దారులకు తక్కువ ధరల్లో ఇళ్లు అందే అవకాశం పెరుగుతుంది. స్క్వేర్ ఫీట్ ధరలు నియంత్రణలోకి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. చిన్న మరియు మధ్య తరగతి కుటుంబాలకు ఇది ఒక ఆశాకిరణం. భూమి యజమానులకు కూడా ఈ నిర్ణయాలు పెద్ద ఊరటనిస్తున్నాయి. హైదరాబాద్ వంటి నగరాల్లో పెరుగుతున్న భూమి విలువలను దృష్టిలో ఉంచుకుని, తమ స్థలంలో అదనపు అంతస్తులు నిర్మించుకునే అవకాశం రావడం వారికి ఆర్థికంగా లాభదాయకం అవుతుంది. సెట్బ్యాక్‌లలో సడలింపులు ఇవ్వడం, టిడిఆర్ (ఁఱ=) వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం తీసుకువస్తాయి. రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఇది బలంగా తోడ్పడుతుంది. ప్రభుత్వం అవసరమైనప్పుడు భూ యజమానులకు టిడిఆర్‌లను ఇవ్వడం, వాటిని బిల్డర్లు సులభంగా కొనుగోలు చేయడం ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయి. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందడం వల్ల రిజిస్ట్రేషన్లు పెరుగుతాయి, ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుంది. అదే సమయంలో ప్రజలకు తక్కువ ధరల్లో గృహాలు అందుబాటులోకి రావడం ఒక గొప్ప సామాజిక ప్రయోజనం. భవనాల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గతంలో ఉన్న క్లిష్ట విధానాలను సరళీకృతం చేసి, అనుమతుల కోసం పడే సమయాన్ని తగ్గించడం ద్వారా నిర్మాణ రంగానికి ఊతం తీసుకొస్తున్నాయి. అలాగే, ఇప్పటికే ఉన్న భవనాలను ప్రస్తుత నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసుకునే విధంగా ప్రభుత్వం సానుకూల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవడం ఎంతో ప్రాముఖ్యంగా మారింది. ఇది నిజంగా ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం. థ్యాంక్యూ సీఎం సార్. ప్రజల కోసం, అభివృద్ధి కోసం మీరు తీసుకుంటున్న నిర్ణయాలకు మా పూర్తి మద్దతు.



# ప్రజా వాణి కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసిన రాజన్న టీమ్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** మూసాపేట్ మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో రాజన్న టీమ్ సభ్యులు బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసి పలు ప్రధానమైన సమస్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది.

ఎల్లమ్మ బండలోని కొత్త వాటర్ ట్యాంకు వద్ద రోడ్డు వేసి చాలా రోజులు అయినా కూడా పేరుకుపోయిన మట్టిని తొలగించలేదని వెంటనే తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే ఇట్టి వాటర్ ట్యాంక్ నుండి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ వాటర్ సప్లై అవుతున్న తరుణంలో వాటర్ ట్యాంక్ వద్ద భద్రత కరువైందని. రాత్రుల పూట గంజాయి తాగే బ్యాచ్ లు కూర్చొని గంజాయి సేవించడంతో పాటు స్థానికులకు అభద్రతను కల్పిస్తున్నారని, ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. 24 గంటలు వాచ్మెన్ ఉంచడం ద్వారా అసాంఘిక చర్యలు ఏవి జరగకుండా స్థానికులకు మేలు చేయగలరని కోరడం జరిగింది. ఎల్లమ్మ బండలో భారతీయ విద్యాలయ స్కూల్ వద్దగల కమ్యూనిటీ హాల్ నందు కొంతమంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా వారి పార్టీ బ్యానర్లు కమ్యూనిటీ హాల్ లోపల పెట్టడం మరియు వారి సొంత వాహనాలు అక్కడ పార్కు చేసుకోవడం మిగతా 18 కాలనీల కు చెందిన వాసులకు అందుబాటులో లేకపోవడం చాలా విచారకరంగా మారిందని ఇట్టి కమ్యూనిటీ హాల్ అన్ని కాలనీవాసులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వెంటనే ఫ్లెక్సీలను తొలగించి అట్టి వ్యక్తుల చెర నుండి కమ్యూనిటీ హాల్ కి రక్షణ కల్పించి అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డీసీ ని కోరడం జరిగింది. కార్యక్రమంలో ప్రభాకర్, రాకేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ను యువతి, యువకులు ఆదర్శంగా తీసుకోవాలి...





సిఐటియు ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంప్...

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కోటా కార్తీక్... వైద్యం అందరికీ అందుతనే దేశాభివృద్ధి జరుగుతుంది... సిఐటియు నేత కే రాజయ్య... పటాన్చెరులోని శ్రామిక్ భవన్లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆ మేధా హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరాన్ని ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కోట కార్తీక్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలను యువతి యువకులు ముందుకు తీసుకుపోవాలని ఆయన కోరారు భగత్ సింగ్ ఆశయాల కోసం అందరూ ఆలోచించాలని చైతన్యం కావాలని ఆయన కోరారు చిన్న వయసులోనే స్వతంత్రం కోసం ప్రాణాలు ఇచ్చిన ధీరుడని ఆయన అన్నారు. కోటా కార్తీక్ మాట్లాడుతూ ఆనాడు స్వతంత్రం కోసం కొట్లాడి ప్రాణ త్యాగాలు చేసిన వేల పదిమంది ఆశయాలు వరకు కూడా నెరవేరేల్లదని స్వతంత్రం దేశ ములో ప్రజల సమస్యలు పరిష్కారం కావాలని ఆయన కోరారు స్వతంత్ర పోరాట ఫలాలు అందరికీ అందే వరకు యువతీ యువకులు ఉద్యమాలకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర ఫలాలు దేశంలో కొద్దిమందికి అందినాయనే అన్నారు పెట్టుబడిదారులు బడా పెట్టుబడుదలగా మారుతున్నారని ఆయన అన్నారు పేదలు మరింత పేదలుగా మారుతున్న మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దేశ స్వాతంత్రం కోల్పోయే ప్రమాదంలో దేశం ఉందని దీనిని ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు.. ఈ సందర్భంగా డాక్టర్ పెంటయ్య సిఐటి రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య నాయకులు దారులు మాట్లాడుతూ అందరూ మాట్లాడాలని విద్య వైద్యం పేదలందరికీ పాలకులే అందించాలని ప్రజల సమస్యలన్నీ కూడా పరిష్కారం చేయాలని అటువైపు అందరూ ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు... దేశంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే దేశం ముందుకు పోతుందని దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఉత్పత్తి జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం నాగేశ్వరరావు అర్జున్ సురేష్ రామకృష్ణ సిఇ బాబు సుదర్శన్ నర్సింలు అమ్మేద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కెపిహెచ్బి సర్కిల్ వాటర్ వర్క్స్ డి జి ఎం త్రినాథ్ ని కెపిహెచ్బి కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వసంత నగర్ పరిసర కాలనీలలోని అన్ని పేజీలకు నీటి సరఫరా సక్రమంగా అందించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది డి జి ఎం త్రినాథ్ కి ఈ నియోజకవర్గంలో పూర్తి అవగాహన ఉందని పూర్వం ఆయన చేసిన పనితీరుని ఆయనకు గుర్తు కు తేవడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత చేస్తున్న అభివృద్ధి ఫలాలను అట్టడుగు నా ఉన్న ప్రతి పేదవారికి అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆదేశాల మేరకు ప్రతి కాలనీలో తిరుగుతూ ప్రజా సమస్యలపై ముందుకు సాగుతున్నామని తెలియజేశారు, కాబట్టి ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరా సవ్యంగా జరగాలని డి జి ఎం త్రినాథ్ ని కోరడం జరిగింది

## ఐజ మండల కేంద్రానికి బాలుర బాలికల కాలేజీ వసతి గృహాలను మంజూరు చేయాలని ఈరోజు ప్రజావాణి లో కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందజేసిన

దీ=ాఎ రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ గద్వాల జిల్లాలోని అతిపెద్ద మండలం ఐజ మండలం. ఈ మండల కేంద్రానికి దాదాపు 70 గ్రామాలు అనుబంధంగా ఉన్నాయి. ప్రజలు, విద్యార్థులు నిత్యం వస్తూ, పోతూ ఉంటారు. ఇక్కడ చాలా ఏళ్ల నుంచి కాలేజీ వసతి గృహాలు లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు ప్రతి సంవత్సరం విద్యకు దూరమవుతున్నారు. అదేవిధంగా గ్రామాల నుంచి మండల కేంద్రంలోకి వచ్చి పోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. అందులో రవాణా సౌకర్యాలు కూడా సరిగా లేదు కాబట్టి విద్యార్థులు విద్య దూరమవుతున్న సందర్భంగా కచ్చితంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి తెలిపారు. గతంలో కూడా పోయిన కలెక్టర్ల గారికి చాలాసార్లు విన్నవించాము అయినా సమస్య తీరడం లేదు అని వాపోయారు.

## శోభాయాత్ర ప్రశాంతంగా సాగేలా ఏర్పాటు చేస్తున్నాం: సీపీ సజ్జనార్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** హైదరాబాద్, మార్చి 23: శ్రీరామ నవమిని పురస్కరించుకుని ప్రతిఏటా హైదరాబాద్‌లో వైభవంగా శ్రీరాముని శోభాయాత్రను నిర్వహిస్తారు. ఈ సారి కూడా శోభయాత్రను నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉత్సవ కమిటీ నిర్వహకులతో సమావేశం అయ్యారు. నగరంలో శ్రీరాముని శోభయాత్రలో నిర్వాహకులు కొన్ని నియమాలను తప్పకుండా పాటించాలని చెప్పారు. సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. 'శ్రీరామ నవమి ఉత్సవ కమిటితో సమన్వయ సమావేశం నిర్వహించాం. 16 ఏళ్లుగా శోభయాత్ర సమర్థవంతగా, విజయవంతంగా జరుగుతుంది. ఈ సారి కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తాం. అందరి సహకారంతో ఈ యాత్రను ప్రశాంతంగా సాగేల ఏర్పాట్లు చేస్తున్నాం. శోభాయాత్ర కమిటీ కొన్ని విషయాలను మా ముందు ఉంచారు.. వాటిని పరిశీలిస్తాం' అని ఆయన వెల్లడించారు. 'అలానే ప్రభుత్వ, పోలీస్ శాఖ తరపు నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం. శోభాయాత్రకు సుమారుగా 3000 మంది పోలీసులు భద్రత విధుల్లో ఉంటారు. చైన్ స్నాచింగ్, ఇతర ఘటనలు జరగకుండా క్రైమ్ టీమ్స్ ను, షీ టీంలను మోహరిస్తాం. శోభాయాత్ర జరిగే తీరును డ్రోన్లతో పర్యవేక్షిస్తాము . ఈ యాత్ర సాగే మార్గాలు సీసీ టీవీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిరంతర నిఘాని కొనసాగిస్తాం. గతేడాది వెహికల్ బ్రేక్‌డౌన్ కారణంగా శోభాయాత్ర నెమ్మదించింది. ఈసారి అలాంటి సమస్యలు లేకుండా శోభాయాత్రను అనుకున్న సమయానికి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం' అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.

## తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలు 450 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు

అయినప్పటికీ హామీలు నెరవేర్చడంలో విఫలమైంది ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులను ఎక్కడ అరెస్టులు చేయడం జరిగింది



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 23- మార్చ్ -26:** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఆదేశానుసారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ తుళ్ల వీరేందర్ గౌడ్ నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ మరియు తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి వై శివకుమార్ గౌడ్ బిజెపి నాయకులు తూర్పు జయరాజు జాపాల సుధాకర్ గారు భారతీయ జనతా పార్టీ నాయకులు చేయడం జరిగింది తెలంగాణ జనరల్ సెక్రెటరీ తుళ్ల వీరేంద్ర గౌడ్ నేతృత్వంలో పాల్గొన్న నాయకులను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం జరిగింది